ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 22.7.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్‌సభ, రాజ్యసభ ఈ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి.
2. అనారోగ్య కారణాల వల్ల ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ తన పదవికి నిన్న రాజీనామా చేశారు.
3. ఢాకా ఉత్తర ప్రాంతంలో నిన్న బంగ్లాదేశ్ వైమానిక దళ జెట్ విమానం కూలిపోయిన దుర్ఘటనలో మృతుల సంఖ్య 22 కు పెరిగింది.
4. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

---------------------------

**LS - RS - ADJOURN**

లోక్‌సభ, రాజ్యసభ ఈ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. లోక్‌సభ ఉదయం 11 గంటలకు సమావేశమైనప్పుడు వివిధ అంశాలపై ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాల సమయాన్ని ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్, బీహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, ఇతర అంశాలపై చర్చకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు ప్రారంభించారు. వ్యవసాయం, రైతులకు సంబంధించిన ప్రశ్నోత్తరాల సమయాన్ని అనుమతించాలని ఓం బిర్లా ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు. సభ సజావుగా సాగడానికి సహకరించాలని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కూడా సభ్యులను అభ్యర్థించారు. ప్రతిపక్ష సభ్యులు తమ నిరసనను కొనసాగించడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, ఇతర అంశాలపై ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన వాయిదా నోటీసులను తిరస్కరించిన తరువాత రాజ్యసభ కూడా మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు సభ సమావేశమైనప్పుడు, బీహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై చర్చకు ప్రతిపక్ష సభ్యులు ఒత్తిడి చేశారు. కానీ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ డిమాండ్‌ను తిరస్కరించారు. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు కొనసాగిండంతో సభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది.

**NSD**

**--------------------**

**MANSOON SESSION**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల రెండవ రోజు ఈ  రోజు గోవా రాష్ట్ర అసెంబ్లీ నియోజకవర్గాలలో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్య పునర్వ్యవస్థీకరణ బిల్లు 2024ను లోక్ సభ పరిశీలిలన ఆమోదం కోసం చేపట్టనున్నారు. ఇదిలా ఉండగా రాజ్యసభలో, ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ సముద్రం ద్వారా వస్తువుల రవాణా బిల్లు 2025ను ప్రతిపాదిస్తారు.

**NSD**

**--------------------**

**RAKSHA KHADSE-BILLS**

క్రీడా రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పార్లమెంట్ సమావేశాల్లో జాతీయ క్రీడా పాలన బిల్లు 2025 ప్రవేశపెట్టనున్నట్లు యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన గోధియా స్పెషల్ ఒలింపిక్స్ ట్రోఫీ 2025 విజేతల సత్కార కార్యక్రమంలో నిఖిల్ ఖడ్సే ప్రసంగిస్తూ, క్రీడలను అట్టడుగు స్థాయి నుండి అభివృద్ధి చేయడం, దేశంలోని వివిధ ప్రాంతాల నుండి యువత ప్రతిభను గుర్తించి, వారు రాణించడానికి అవకాశాలను కల్పించడం ఖేలో భారత్ నీతి 2025 కార్యక్రమ లక్ష్యంగా ఉందని వివరించారు.

**బైట్ నిఖిల్ ఖడ్సే**

**NSD**

--------------------

## VP-RESIGN

అనారోగ్య కారణాల వల్ల ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు రాసిన లేఖలో ధంఖర్ వైద్యులు ఇచ్చిన సలహాల మేరకు తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తన పదవీకాలంలో మద్దతు ఇచ్చినందుకు - రాష్ట్రపతికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆయన మంత్రి మండలికి కూడా ధంఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి సహకారం అమూల్యమైనదని, తాను పదవిలో ఉన్న సమయంలో చాలా నేర్చుకున్నానని ధంఖర్ అన్నారు. పార్లమెంటు సభ్యులందరి నుండి తనకు లభించిన ఆప్యాయత, నమ్మకం ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు.

**NSD**

--------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------

## BANGLADESH-AIRCRAFT CRASH

ఢాకా ఉత్తర ప్రాంతంలో నిన్న బంగ్లాదేశ్ వైమానిక దళ జెట్ విమానం కూలిపోయిన దుర్ఘటనలో 22 మంది పాఠశాల పిల్లలు మరణించగా, 169 మంది గాయపడ్డారు. బంగ్లాదేశ్ వైమానిక దళానికి చెందిన F-7 BGI విమానం శిక్షణ కోసం బయలుదేరి, కొద్దిసేపటికే ఢాకా ఉత్తర ప్రాంతంలోని మైల్‌స్టోన్ స్కూల్, కాలేజీ క్యాంపస్‌లో కూలిపోయిందని బంగ్లాదేశ్ ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ ISPR తెలిపింది.

**NSD**

--------------------

**NATIONAL FLAG DAY**

ఈ రోజు జాతీయ జెండా దినోత్సవం. 1947లో రాజ్యాంగ సభ భారత జాతీయ జెండాను ఆమోదించడానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జూలై 22న జాతీయ జెండా దినోత్సవాన్ని జరుపుకుంటారు.

త్రివర్ణ పతాకం ప్రతిబింబించే దేశ ఐక్యత, స్వేచ్ఛ, పురోగతి విలువలను ఈ రోజు గుర్తు చేస్తుంది. ఒక దేశం, ఒక జెండా, త్యాగం, ఐకమత్యం, శాంతికి కట్టుబడి ఉండటం అనేది ఈ సంవత్సరం ఇతివృత్తం.

**NSD**

--------------------

**EARTHQUAKE-FARIDABAD**

ఈ ఉదయం 6 గంటలకు హర్యానాలో భూకంపం సంభవించిన తర్వాత ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో కూడా భూ ప్రకంపనలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై ప్రకంపన తీవ్రత 3.2గా నమోదైందని భూ ప్రకంపన కేంద్రం ఫరీదాబాద్ లో భూ ఉపరితలానికి 5 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు జాతీయ భూ భౌతిక పరిశోధన సంస్థ తెలిపింది.

**NSD**

--------------------

**ISRO**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ఈ నెల 30వ తేదీన సాయంత్రం 5 గంటల 40 నిమిషాలకు శ్రీహరికోట నుండి అమెరికన్ అంతరిక్ష సంస్థ NASAతో సంయుక్తంగా అభివృద్ధి చేసిన NISAR భూ పరిశీలన ఉపగ్రహాన్ని ప్రయోగించనుంది. GSLV F16 హెవీ లిఫ్ట్ రాకెట్ ఉపగ్రహాన్ని సూర్య సమకాలిక కక్ష్యలో ఉంచుతుంది. ఈ ఉపగ్రహం భూగోళం మొత్తాన్ని అన్ని వాతావరణ పరిస్థితుల్లో పగలు, రాత్రి స్కాన్ చేసి, 12 రోజుల వ్యవధిలో డేటాను అందిస్తుంది.

**NSD**

--------------------

**CBSE**

విద్యార్థుల భద్రత కోసం - సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ CBSE, దాని అనుబంధ పాఠశాలలన్నింటిలో ఆడియో-విజువల్ రికార్డింగ్‌తో కూడిన హై-రిజల్యూషన్ CCTV కెమెరాలను ఏర్పాటు చేయాలని బోర్డు ఆదేశించింది. కొత్త నిబంధనల ప్రకారం టాయిలెట్లు, వాష్‌రూమ్‌లను మినహాయించి ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, కారిడార్లు, మెట్లు, తరగతి గదులు, ల్యాబ్‌లు, లైబ్రరీలు, క్యాంటీన్లు, ఆట మైదానాలు వంటి స్థలాల్లో CCTV కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. కెమెరాలు రియల్-టైమ్ రికార్డింగ్ కనీసం 15 రోజుల బ్యాకప్ నిల్వను కలిగి ఉంటాయి. అవసరమైతే అధికారులు వీటిని యాక్సెస్ చేయవచ్చు.

**NSD**

--------------------

**IMD-WEATHER**

హిమాచల్ ప్రదేశ్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, తెలంగాణ, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, జమ్మూ కాశ్మీర్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా రాబోయే 2-3 రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ తెలిపింది. ఈ నెల 25 వరకు అండమాన్ నికోబార్ ద్వీపంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని IMD పేర్కొంది. ఈశాన్య రాష్ట్రాలు, జమ్మూ కాశ్మీర్, పశ్చిమ బెంగాల్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, కొంకణ్, గోవా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్‌లలో కూడా రాబోయే 2-3 రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

--------------------

**BJP- CONGRESS**

అత్యాచారం కేసులో భారత జాతీయ విద్యార్థి సంఘం NSUI ఒడిశా అధ్యక్షుడు ఉదిత్ నారాయణ్ అరెస్టు కావడం పట్ల భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్‌ను తీవ్రంగా విమర్శించింది. బిజెపి జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ కె.కె. శర్మ నిన్న న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, NSUI ఒడిశా అధ్యక్షుడిపై కాంగ్రెస్ పార్టీ ఎలాంటి చర్య తీసుకుంటుందని ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు కలిగిస్తున్న అంతరాయంపై ఆయన వ్యాఖ్యానిస్తూ, ప్రభుత్వం సభలో ప్రతి అంశంపై చర్చించడానికి సిద్ధంగా ఉన్నప్పుడు, ఇలాంటి గందరగోళాన్ని సృష్టించవలసిన అవసరం లేదని అన్నారు. ఇది కేవలం సొంత ప్రచారం కోసం చేస్తున్న ప్రయత్నం మాత్రమేనని కె.కె. శర్మ విమర్శించారు.

**NSD**

**--------------------**

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

---------------------

**TRIPTI MP-I**
**22.07.2025**

**NATIONAL FLAG DAY**

Today marks National Flag Day. National Flag Day in India is celebrated on July 22nd every year to commemorate the adoption of the Indian national flag by the Constituent Assembly in 1947.

**V/C**

***The day to honour the Tiranga (tricolor) and its significance as a symbol of India's independence and unity. On this day in 1947, the Constituent Assembly adopted the Indian National Flag, marking a turning point signaling India's imminent independence. The day serves as a reminder of the country's values of oneness, freedom, and progress that the tricolor embodies. The theme for***

***this year is One Nation, One Flag: United in Sacrifice, Committed to Peace. National Flag Day is not merely a celebration of a symbol; it's a commemoration of sacrifice and ideals that conceived the tricolor. While India celebrates this milestone in 2025, the flag is a symbol of unity, dignity, and pride, which reminds each one of the duties borne by every individual who makes this nation their home. With Priya Mondal, ..........., Akashvani News, Delhi.***

**PRIYA/0758HRS**

**TRIPTI MP-I**
**22.07.2025**
**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall at isolated places over Himachal Pradesh, Konkan, Goa, Madhya Maharashtra, Telangana, and Uttarakhand today. Parts of Delhi, Haryana, Chandigarh, Jammu and Kashmir, Coastal Karnataka, Chhattisgarh, Assam, Meghalaya, and Arunachal Pradesh are also expected to receive heavy rainfall during the next 2-3 days. IMD predicted thunderstorms and lightning over Andaman and Nicobar Island till the 25th of this month. According to the met department, parts of the north-eastern states, Jammu and Kashmir, Gangetic West Bengal, Gujarat, Himachal Pradesh, Konkan, Goa, Madhya Pradesh, Maharashtra, and Bihar are also expected to witness thunderstorms and lightning during the next 2-3 days. IMD further added that squally weather is very likely to prevail over many parts of central and adjoining south Bay of Bengal and many parts of the north Andaman Sea and advised the fishermen to not venture into these areas.

**<><><>PRIYA/0727**

**RAJADURAI:: ABHISHEK DPP**
**22.07.2025**
**LS - RS - ADJOURN**

Lok Sabha and Rajya Sabha have been adjourned till 12 noon amid sloganeering by the opposition members over various issues. When the Lok

Sabha met at 11 AM, Lok Sabha speaker Om Birla took up Question Hour, the opposition members started sloganeering demanding discussion on Operation Sindoor and Special Intensive Revision in Bihar and other issues. Mr Birla appealed to the opposition to allow Question Hour as the questions are related to Agriculture and farmers. Union Agriculture and Farmer Welfare Minister Shivraj Singh Chouhan also requested the members of the House to cooperate in smooth conduct of the business as most of the questions are related to farmers' concern. The Opposition members continued their protest due to which the Speaker adjourned the House till 12 noon.

The Rajya Sabha was also adjourned till 12 noon amid uproar by Opposition members following rejection of their adjournment notices on different issues including Special Intensive Revision in Bihar and other issues. When the House met at 11 AM, the opposition members pressed for discussion on Special Intensive Revision of electoral roll in Bihar but the Deputy Chairman Harivansh rejected the demand. The opposition members continued their sloganeering which led to adjournment of the House till 12 noon.

**<><>**

Vice President Jagdeep Dhankhar has resigned from the post citing health reasons. In a letter written to President Droupadi Murmu, Mr Dhankhar said, to prioritise health care and abide by medical advice, he has resigned effective immediately. He expressed his gratitude to the President for her unwavering support during his tenure. Mr Dhankhar also expressed his deep gratitude to Prime Minister Narendra Modi and the esteemed Council of Ministers. He said the warmth, trust, and affection he has received from all the Members of Parliament would ever be cherished at and embedded in my memory.

**<><><>**

Tremors were felt across parts of the Delhi National Capital Region this morning after an earthquake hit Haryana. According to the National Centre for Seismology data, the quake measured 3.2 on the Richter scale and struck at around 6:00 am, with Faridabad identified as the epicenter. The agency mentioned that the incident occurred at a shallow depth of 5 km beneath the surface. So far, there have been no reports of damage or injuries.

**<><><>**

The Central Board of Secondary Education (CBSE) has mandated the installation of high-resolution CCTV cameras with audio-visual recording in all its affiliated schools to further strengthen students' safety. As per the new norms, cameras will be installed at entry and exit points, corridors, staircases, classrooms, labs, libraries, canteens, playgrounds, and other common areas, excluding toilets and washrooms. The cameras will have real-time recording and a minimum 15-day storage backup, which can be accessed by authorities if needed.

**<><><>**

The Indian Space Research Organisation, ISRO will launch the NISAR Earth Observation satellite, developed jointly with American space agency NASA on the 30th of this month at 1740 hours from Sriharikota. GSLV F16 heavy lift rocket will place the satellite into a 743 kms Sun Synchronous orbit. The NISAR satellite will scan the entire globe every 12 days and provide high resolution, all weather, day and night data.

**<><><>**

At least 22 people, school children, were killed and 169 people were injured after a Bangladesh Air Force jet crashed in Dhaka's Uttara area on Monday afternoon. The F-7 BGI aircraft of Bangladesh Air force took off for a training flight and crashed shortly after into Milestone School and College campus in the Uttara area of Dhaka, according Inter-Services Public Relations (ISPR) of Bangladesh.

**<><><>**

**SANJIO** **EP-I**

**21.07.2025**

**BJP- CONGRESS**

Bharatiya Janata Party today hit out at congress over the arrest of National Student' Union of India (NSUI) Odisha President Udit Narayan, in charges of rape. BJP national spokesperson, Dr. K. K. Sharma addressing the media in New Delhi, asked what action will the Congress party take against NSUI's Odisha President.

While, commenting on the disruption caused by the Congress and other opposition parties during the Monsoon Session of Parliament, today, he said that when the government is ready to discuss every issue in the House, there is no justification for such uproar. He added that it is merely an attempt to spread propaganda.

**<><> RAHISUDDIEN/1933**